క్లుప్తంగా

మిరప సాగులో జాగ్రత్తలు పాటించాలి



తోళ్లమడుగులో మిరప పంటను పరిశీలిస్తున్న ధరణి

కొలిమిగుండ్ల: వర్షాభావ పరిస్థితులు నెలకొన్న తరుణంలో మిరప సాగు చేసిన రైతులు జాగ్రత్తలు పాటించాలని కోవెలకుంట్ల ఉద్యానశాఖాధికారిణి ధరణి సూచించారు. గురువారం తోళ్లమడుగు, ఉమ్మాయిపల్లె గ్రామాల్లో రైతులు సాగు చేసిన మిరప పంటను పరిశీలించారు. మిరప మొక్కల ఎదుగుదల కోసం యూరియా 10–20 లేక పోటాషియం నైట్రేట్ 5గ్రాములు ఒక లీటరు నీటిలో కలిపి వారానికి ఒక సారి పిచికారీ చేయాలని రైతులకు సూచించారు.

భక్తి శ్రద్ధలతో ధ్వజస్తంభ ప్రతిష్ఠ



కొలిమిగుండ్ల: మండల పరిధిలోని గొర్విమానుపల్లె సమీపంలోని లొక్కిగుండం రామేశ్వర స్వామి ఆలయం వద్ద గురువారం భక్తి శ్రద్ధలతో ధ్వజస్తంభాన్ని ప్రతిష్ఠించారు. వేదపండితులు ఆలూరి రాఘవేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుబ్రహ్మణ్య స్వామి, నవగ్రహాలతో పాటు ధ్వజస్తంభాన్ని అశేష భక్త జనం మధ్య ప్రతిష్ఠించారు. చెక్కభజన, కోలాట ప్రదర్శన భక్తులను ఆకట్టుకున్నాయి.

వర్షం కోసం ముస్లింల ప్రార్థనలు



కోవెలకుంట్ల: వర్షాలు కురిసి అన్నదాత బాగుండాలని కోరుతూ గురువారం కోవెలకుంట్లలో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ ఏడాది రబీ సీజన్ ప్రారంభమై 50 రోజులు కావస్తున్నా సరైన వర్షాలు కురియలేదు. దీంతో వర్షాలు పడాలని ముస్లిం మత పెద్దలు ముజాయిత్ మౌలానా, యాసిన్, సలాం, అబ్దుల్ రహీమాన్ ఆధ్వర్యంలో వంద మంది ముస్లింలు పట్టణ శివారులోని ఈద్గా వద్ద దువా చేశారు.

జాబ్ మేళాకు విశేష స్పందన



నియామక పత్రాన్ని అందజేస్తున్న దృశ్యం

డోన్ టౌన్ : పట్టణంలోని పాతపేట జెడ్పీ హైస్కూల్లో గురువారం నిర్వహించిన జాబ్ మేళాకు యువత నుంచి విశేష స్పందన లభించింది. తిరుపతికి చెందిన అమరరాజా ఇండస్ట్రీస్ ప్రతినిధులు 50 మందిని ఎంపిక చేసుకున్నారని హెచ్ఎం వెంకటసుబ్బారెడ్డి తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు అమరరాజా ఇండస్ట్రీస్ ప్రతినిధులు నియామక పత్రాలు అందజేశారు. వీరికి తిరుపతిలో శిక్షణ ఇచ్చి ఉద్యోగ వకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పట్టణానికి చెందిన ప్రముఖులు శేగు హరినాథ్, సుధీస్, సాంబశివ, స్ఫూర్తి సేవా సమితి సభ్యులు సీసీం గుంతల మధు, జగదీష్, ప్రవీణ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.


ఆర్బీకే నూతన భవనం పరిశీలన



రంగాపురంలో ఆర్బీకేను పరిశీలిస్తున్న ఎంపీపీ, నగర పంచాయతీ చైర్మన్

బేతంచెర్ల: మండల పరిధిలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామంలో నిర్మించిన రైతుభరోసా కేంద్రాలను గురువారం ఎంపీపీ బుగ్గన నాగభూషణంరెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి పరిశీలించారు. నాణ్యత, గదుల ఏర్పాటు తదితర వివరాలపై వారు ఆరా తీశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రంగస్వామి, వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ తిరుమలేశ్వర్ రెడ్డి, నాయకులు మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

స్నేహితుని కుటుంబానికి సాయం



మృతుడి భార్యకు చెక్కు అందజేసిన దృశ్యం

అవుకు: మండల పరిధిలోని ఓబులాపురం గ్రామానికి చెందిన నాగ సుబ్బారెడ్డి అక్టోబర్ 23న అకాల మరణం చెందాడు. దీంతో ఆ కుటుంబం ఒంటరైంది. 2002–2003 సంవత్సరంలో మృతునితో పాటు కలిసి చదువుకున్న తోటి స్నేహితులు విషయం తెలుసుకొని ఆ కుటుంబానికి భరోసా నిచ్చారు. గురువారం మృతుని స్వగృహానికి వెళ్లి మృతుడి భార్య శివమ్మను పరామర్శించి రూ.70,500 చెక్కును అందజేశారు. స్నేహితును గ్రాస్తులు అభినందించారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

బనగానపల్లె : వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో సీఎం వైఎస్ జగన్ పార్టీలు కులాలు మతాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ ఫలాలను అందజేస్తున్నారని వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ జనార్ధన్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కైప గ్రామంలో ఏపీకి సీఎం జగనే ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ కె లక్ష్మమ్మ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. బీసీ, ఎస్సీ,ఎస్టీ మైనార్టీలకు సీఎం జగనన్న పెద్దపీట వేశారని గుర్తు చేశారు. అనంతరం సచివాలయ పరిధిలో మంజూరైన సంక్షేమ పథకాలకు చెందిన ఫ్లెక్సీని, వైఎస్సార్సీపీ జెండా ఆవిష్కరించారు. తదనంతరం ఇంటింటికీ వెళ్లి ఆయా కుటుంబాలకు ప్రభుత్వం నుంచి చేకూరిన లబ్ధిని వివరించి రసీద్‌లను అందజేశారు. కార్యక్రమంలో గ్రామ వైఎస్సార్సీపీ నాయకులు ఎం ప్రతాప్‌రెడ్డి, వెంకటరెడ్డి, శ్రీనివాసరెడ్డి, మధుసుధాకర్, మధుసూదన్‌రెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి వీరారెడ్డి, వలంటీర్లు,గృహసారథులు తదితరులు పాల్గొన్నారు.



సంక్షేమ పథకాల రసీద్‌ను లబ్ధిదారులకు అందజేస్తున్న నాయకులు



వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న కాటసాని ప్రసాద్ రెడ్డి, కాటసాని తిరుపాల్ రెడ్డి



సంక్షేమ పథకాలతో చేకూరిన లబ్ధిని వివరిస్తున్న నాయకులు



సంక్షేమ పథకాల వివరాల బోర్డును ఆవిష్కరిస్తున్న మండల అధ్యక్షుడు అంబటి గుర్విరెడ్డి



కమలపురి సచివాలయంలో సంక్షేమ పథకాల బోర్డ్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

సీఎం వైఎస్ జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి

కోవెలకుంట్ల: రాష్ట్రాభివృద్ధి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని, ప్రజల వద్దకే పాలన కొనసాగించేందుకు మరోమారు వైఎస్సార్సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వాదించాలని పార్టీ మండల అధ్యక్షుడు బీవీ నాగార్జునరెడ్డి కోరారు. కోవెలకుంట్ల మండలం కలుగొట్ల గ్రామ సచివాలయ పరిధిలో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించి పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం నాలుగున్నరేళ్ల వైఎస్సార్సీపీ ప్రభుత్వ పాలనలో ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్ధిని వివరించారు. ఈపీఆర్డీ రాధిక కలుగొట్ల గ్రామ సచివాలయ పరిధిలో సంక్షేమ పథకాల ద్వారా రూ. 29.28 కోట్లు, రూ. 6.33 కోట్లతో అభివృద్ధి పనులు జరిగాయని వివరించారు. కార్యక్రమంలో గ్రామ సచివాలయ మండల కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి, కోవెలకుంట్ల మేజర్ గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ జీసీఆర్ సూర్యనారాయణరెడ్డి, వెలగటూరు గ్రామ సర్పంచ్ ఎల్వీ సుధాకర్‌రెడ్డి, ఎంపీటీసీ అబ్దుల్ సత్తార్, గ్రామ వైఎస్సార్సీపీ నాయకులు మాచిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, మాచిరెడ్డి సుధాకర్ రెడ్డి, రాచంరెడ్డి రాజారెడ్డి, మాజీ సర్పంచ్‌లు ప్రభాకర్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, ఈర్నపాటి సుబ్బరాయుడు,రామశంకర్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

కొలిమిగుండ్ల: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సంక్షేమ పాలన సాధ్యమని వైఎస్సార్సీపీ మండల అధ్యక్షుడు అంబటి గుర్విరెడ్డి అన్నారు. వైఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని గురువారం బందార్లపల్లెలో నిర్వహించారు. సచివాలయలంలో సంక్షేమ పథకాల బోర్డును సర్పంచ్ యాతం స్వర్ణలతతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో గ్రామ నాయకులతో కలిసి వైఎస్సార్సీపీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జేసీఎస్ మండల కన్వీనర్ మొలక రాజారెడ్డి, నాయకులు యాతం శివరామిరెడ్డి, రామచంద్రుడు, నాగమల్లేశ్వరరెడ్డి, గంగిరెడ్డి, రామాంజనేయులు, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే ప్రజా సంక్షేమం సాధ్యం

అవుకు: ప్రజా సంక్షేమం సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డితోనే సాధ్యమని వైఎస్సార్సీపీ నియోజకవర్గ నాయకులు కాటసాని ప్రసాద్ రెడ్డి, వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని గుండ్లశింగవరంలో ఈఓఆర్డీ రామకృష్ణవేణి ఆధ్వర్యంలో ఏపీకి వైఎస్ జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్సార్సీపీ నాలుగున్నర ఏళ్ల పాలనలో గుండ్లశింగవరం గ్రామంలోని ప్రజలకు సంక్షేమం పథకాల ద్వారా రూ.13.44 కోట్లు, గ్రామ అభివృద్ధికి రూ.4.38 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేసిందని తెలిపారు. అనంతరం ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ బుక్‌లెట్‌లను అందజేశారు. కార్యక్రమంలో ఏపీఎం విజయగోపాల్, సచివాలయ మండల కన్వీనర్ తల్లం సుబ్రహ్మణ్యం, నాయకులు లక్ష్మీ నారాయణ రెడ్డి, మద్దిలేటి రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, హనుమంతురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంజామల: ప్రజా సంక్షేమం సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డితోనే సాధ్యమని మండల సచివాలయ కన్వీనర్ దారెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని కమలపురి సచివాలయంలో నిర్వహించిన పల్లెకు పోదాం,వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా సచివాలయంలో ఏర్పాటు చేసిన సంక్షేమ, అభివృద్ధి వివరాల డిస్‌ప్లే బోర్డ్‌ను మండల పరిపాలన అధికారి విజయ కుమార్ రెడ్డి, ఈఓఆర్డీ పాపరాయుడు, ఎపీఎం శేఖర్‌తో కలిసి వైఎస్సార్సీపీ నాయకులు ఆవిష్కరించారు. అనంతరం వైఎస్సార్సీపీ జెండాను నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు, దాట్ల సర్వేశ్వర్ రెడ్డి,శ్రీరాం రెడ్డి, సూర్య నారాయణ రెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, చంద్ర శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతికుటుంబానికి ప్రభుత్వ పథకాలు



సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న నగర పంచాయతీ చైర్మన్, నాయకులు



గోర్లగుట్టలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ, నాయకులు



మాట్లాడుతున్న ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి

బేతంచెర్ల: సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తూ అవినీతికి అస్కారం లేకుండా పారదర్శకమైన పాలన అందిస్తున్నారని నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, ఉర్దూ అకాడమి కమిటీ సభ్యులు మూర్తుజావలి, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ మురళీ కృష్ణ అన్నారు. గురువారం పట్టణంలోని 5వ సచివాలయం పరిధిలో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని కమిషనర్ రమేష్ బాబు, సచివాలయ సిబ్బంది రామాంజి, నాగేశ్వరారవు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా వైఎస్సార్సీపీ ప్రభుత్వం నాలుగున్నరేళ్లలో 38 సంక్షేమపథకాల ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా జరిగిన రూ.45.20 కోట్ల అభివృద్ధి వివరాల బోర్డును ఆవిష్కరించారు.

గోర్లగుట్ట గ్రామంలో...

మండల పరిధిలోని గోర్లగుట్టలో గురువారం ఇన్‌చార్జ్ ఎంపీడీఓ దస్తగిరి బాబు, ఉప సర్పంచ్ సుధాకరప్ప ఆధ్వర్యంలో నిర్వహించిన పల్లెకు పోదాం, ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాల బోర్డును ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి నాలుగున్నరేళ్లలో రూ. 24 కోట్లు ప్రభుత్వం సంక్షేమానికి, అభివృద్ధికి ప్రభుత్వం ఖర్చు చేసినట్లు వెల్లడించారు. అనంతరం వైఎస్సార్సీపీ జెండాను ఆవిష్కరించారు. వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ తిరుమలేశ్వర్ రెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు గూని నాగరాజు, శేఖర్, డక్కి శేఖర్, నిరంజన్, వలీబాషా, రామనాయు డు, సాయి కిరణ్, మధు సూధన్‌రెడ్డి, వెంకటకృష్ణ, ఆనంద్,అమ్మని, అరిగెల శేఖర్, కృష్ణమూర్తి, ఎద్దులన్న, గోరుమానుకొండ సర్పంచ్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

డోన్ రూరల్ : ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన ఘనత సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని ధర్మవరంలో గురువారం ఎంపీడీఓ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనన్నే ఎందుకు కావాలంటే.. కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ వైస్సార్‌సీపీ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. సర్పంచ్ ఎల్లమ్మ, వైఎస్సార్సీపీ నాయకులు శ్రీనివాసులు, గ్రామ సచివాలయ ఉద్యోగులు, ప్రజలు పాల్గొన్నారు.

జగనన్నతోనే పేదల ఆర్థికాభివృద్ధి

ప్యాపిలి: పేదల ఆర్థికాభివృద్ధి సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డితో సాధ్యమని జెడ్పీటీసీ సభ్యులు బోరెడ్డి శ్రీరామిరెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మెట్టు వెంకటేశ్వర్ రెడ్డి, వైఎస్సార్సీపీ మండల అధ్యక్షులు, జేసీఎస్ కన్వీనర్ బొర్రా మల్లికార్జునరెడ్డి, ఏపీఐసీసీ డైరెక్టర్ బోరెడ్డి పుల్లారెడ్డి తదితరులు పేర్కొన్నారు. మండల పరిధిలోని హుసేనాపురంలో గురువారం పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ముఖద్వారం వద్ద వైఎస్సార్సీపీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సర్పంచ్ మహేశ్వర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ వైఎస్సార్సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి హుసేనాపురం గ్రామంలో వివిధ సంక్షేమ పథకాల దాదాపు ద్వారా రూ. 9 కోట్ల మేర ప్రజలకు లబ్ధి చేకూరందన్నారు. కార్యక్రమంలో సింగిల్‌విండో అధ్యక్షులు అలేబాదు బాలయ్య, ఎంపీటీసీ నరసింహుడు తదితరులు పాల్గొన్నారు.



వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు

చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం



సమావేశంలో మాట్లాడుతున్న శాస్త్రవేత్త లక్ష్మీప్రియ

కోవెలకుంట్ల: చిరుధాన్యాల్లో పోషకాలు పుష్కలంగా ఉంటాయని, వీటితో కూడిన ఆహారాన్ని తీసుకుంటే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని యాగంటిపల్లె కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్త లక్ష్మి ప్రియ సూచించారు. గురువారం స్థానిక వాసవీ బొమ్మిడాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిరుధాన్యాలైన సజ్జలు, జొన్నలు, కొర్రలు, ఊదలు, సామలు, ఆరికెలు, రాగులు, వరిగలతో దోసెలు, ఉప్మా, పొంగలి తదితర సాంప్రదాయ వంటకాలతో పోషకాలు పొందవచ్చన్నారు. బీపీ, షుగర్, మలబద్ధకం వంటి దీర్ఘకాలిక వ్యాధుల నుంచి రక్షణ పొందవచ్చని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రామసుబ్బారెడ్డి, అధ్యాపకులు లక్ష్మీదేవి, అన్నపూర్ణ,భాస్కర్‌రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, నాగేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

అంకితభావంతో విధులు నిర్వర్తించాలి



మాట్లాడుతున్న డీఎస్పీ కృష్ణమోహన్

డోన్ టౌన్ : ప్రతిఒక్కరూ అంకితభావంతో విధులు నిర్వర్తించాలని, అలసత్వం వహిస్తే శాఖపరమైన చర్యలు తప్పవని హోంగార్డు డీఎస్పీ కృష్ణమోహన్ పేర్కొన్నారు. స్థానిక అగ్నిమాపక కార్యాలయం ఆవరణలో గురువారం హోంగార్డులతో పేరేడ్ నిర్వహించి రోల్‌కాల్ తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వాహణలో తగిన జాగ్రత్తలు తీసుకుని పోలీసు అధికారులకు విశ్వాసపాత్రులుగా ఉండాలన్నారు. అదేవిధంగా ఆరోగ్యంపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో హోంగార్డ్స్ ఇన్‌చార్జ్ బద్దునాయక్, సీసీలు వెంకటేశ్వర్లు, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

19న పీహెచ్‌సీ భవన నిర్మాణానికి భూమి పూజ

కొలిమిగుండ్ల: నాపరాతి గనులకు నిలయమైన అంకిరెడ్డిపల్లెలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పీహెచ్‌సీ) నిర్మాణానికి అడుగులు పడుతున్నాయి. ఈనెల 19న సాయంత్రం గ్రామ వైఎస్సార్సీపీ నాయకుడు కెపి రామ్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో భూమి పూజ నిర్వహించేందుకు ఏర్పాట్లు దాదాపు పూర్తయ్యాయి. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జెడ్పీచైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి హాజరు కానున్నారు. భూమి పూజ అనంతరం నిర్వహించే సభకు సంబంధించి ఏర్పాట్లను వైఎస్సార్సీపీ నాయకులు సిద్ధం చేస్తున్నారు. 2019 సాధారణ ఎన్నికల సమయంలో అంకిరెడ్డిపల్లెలో నిర్వహించిన ప్రచారంలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గ్రామానికి పీహెచ్‌సీ మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం అధికారంలోకి రాగానే పీహెచ్‌సీ కోసం రూ.2.50 కోట్లు మంజూరు చేయించారు. తుమ్మలపెంట క్రాస్ రోడ్డులోని షిర్డీసాయి బాబా ఆలయం ఎదురుగా ఉన్న ప్రధాన రహదారి చెంతనే 311 సర్వే నెంబర్‌లో 1.81 ఎకరాల ప్రభుత్వ భూమిని పీహెచ్‌సీ కోసం రెవెన్యూ అధికారులు కేటాయించారు. ఇక్కడ పీహెచ్‌సీ నిర్మాణం జరిగితే అంకిరెడ్డిపల్లెతో పాటు తుమ్మలపెంట, బందార్లపల్లె తదితర గ్రామాల ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని వైఎస్సార్సీపీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రామ్మోహన్‌రెడ్డి తెలిపారు.

డిగ్రీ కళాశాల అభివృద్ధికి సహకరించాలి



కమిటీ సభ్యులతో సమావేశమైన ప్రిన్సిపాల్

డోన్ టౌన్ : డిగ్రీ కళాశాల, విద్యాభివృద్ధికి సహకరించాలని ప్రిన్స్‌పాల్ భారతి, కమిటీ సభ్యులు మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్‌లు కోరారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం కళాశాల ప్రణాళిక కమిటీ, అభివృద్ధి మండలి సభ్యులతో వారు సమీక్షా సమావేశం నిర్వహించారు. కళాశాలలో విద్యుత్ కనెక్షన్, బొటానికల్ గార్డెన్, గ్రంథాలయం అభివృద్ధి, ఆట స్థలం సుందరీకరణ తదితర అంశాలపై చర్చించారు. గ్రామీణ విద్యార్థుల కోసం ఇటీవల అధ్యాపకులు కలిసి ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజనం పథకానికి కమిటీ సభ్యులు తమవంతుగా విరాళాలు అందజేశారు. సమావేశంలో పూర్వ విద్యార్థులు న్యాయవాది నాగభూషణం రెడ్డి, వరిగడ్డి వెంకటేశ్వర్లు, మోహన్‌గౌడ్, ఆడిటర్ ఏవీ రావు తదితరులు పాల్గొన్నారు.

సమాజాభివృద్ధిలో గ్రంథాలయాల పాత్ర కీలకం

బేతంచెర్ల: ప్రాచీన కాలం నుండి నేటి వరకు సమాజాభివృద్ధిలో గ్రంథాలయాల పాత్ర కీలకం అని గ్రంథాలయ అధికారి మధు శేఖర్ అన్నారు. గురువారం56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని స్థానిక గ్రంథాలయ అధికారి మధు శేఖర్ ఆధ్వర్యంలో గాడిచర్ల హరిసర్వోత్తమ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ గాడిచర్ల హరిసర్వోత్తమరావు, ఐఎస్‌సీ వెంకటరమణయ్య, రంగనాథం గ్రంథాలయాల అభివృద్ధికి చేసిన సేవలు ఆదర్శం అన్నారు.

బనగానపల్లె రూరల్ : గ్రంథాలయాల ఉద్యమానికి కృషి చేసిన పితామహులైన గాడిచర్ల సర్వోత్తమరావు,అయ్యంకి వెంకటరమణయ్య, పాతూరి నాగభూషణంను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని బనగానపల్లె గ్రంథాలయశాఖ అధికారి బషీర్‌అహమ్మద్ తెలిపారు. గురువారం స్థానిక గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయవారోత్సవాల్లో భాగంగా గ్రంథాలయ పితామహుల చిత్రపలాలకు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. వారి సేవలను బషీర్ అహమ్మద్ గుర్తు చేశారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు శ్రీరాములు, పట్టణానికి చెందిన బీఎస్ ప్రసాద్, దస్తగిరి, హుస్సేన్‌నాయక్, మహమ్మద్‌రఫీ తదితరులు పాల్గొన్నారు.

సెలవు రోజుల్లోనూ తరగతులు

డోన్ టౌన్ : పట్టణానికి చెందిన శ్రీసుధ విద్యాసంస్థలు సెలవు రోజుల్లో కూడ తరగతులు నిర్వహిస్తూ విద్యార్థులను మానసిక ఒత్తిడికి గురిచేస్తున్నారని జిల్లా విద్యాధికారి సుదర్శన్‌కు గురువారం ఫిర్యాదు చేసినట్లు పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు పవన్, కార్యదర్శి రాంబాబు తెలిపారు. సెలవు రోజుల్లో తరగతులు నిర్వహించడం, ప్రతి రోజు ఉదయం 6 నుంచి సాయంత్రం 7గంటల వరకు తరగతులు నిర్వహిస్తూ నిబంధనలు ఉల్లంఘిస్తున్నారని వారు ఆరోపించారు.

నేడు, రేపు విద్యుత్ సరఫరాలో అంతరాయం

బనగానపల్లె రూరల్ : మండలంలోని పాతపాడు విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో శుక్రవారం , శనివారం రెండు రోజుల పాటు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని డీఈఈ మద్దిలేటి గురువారం తెలిపారు. సబ్ స్టేషన్‌లో అదనంగా 5 ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేస్తున్నందున, ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

కొలిమిగుండ్ల: విద్యార్థుల కోసం ప్రభుత్వం మెనూలో మార్పులు చేసి గోరుముద్ద పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తుందని, వంట నిర్వాహకులు నాణ్యమైన భోజనాన్ని అందించాలని అవుకు ఎంఈఓలు శ్రీధర్‌రావు, వెంకటేశ్వరరెడ్డి పేర్కొన్నారు. మండలాలలకు చెందిన విద్యాశాఖాధికారులతో పాఠశాలల్లో తనిఖీలు నిర్వహించాలన్న ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గురువారం కొలి మిగుండ్ల, పెట్నికోట,గొర్విమానుపల్లె ఉన్నత పాఠశాలలను వారు తనిఖీ చేశారు. విద్యార్థుల వర్క్‌బుక్‌లు, జగనన్న విద్యాకానుక, బైజ్యూస్ ట్యాబ్‌ల వినియోగం తదితరవాటిని పరిశీలించారు.

నేడు వై ఏపీ నీడ్ జగన్

బనగానపల్లె రూరల్ : మండలంలోని మీరాపురం గ్రామంలో శుక్రవారం) వై ఏపీ నీడ్ జగన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ ఎస్ జనార్దన్‌రెడ్డి తెలిపారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, వలంటీర్లు గృహ సారథులు, బూత్ కన్వీనర్లు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

నేడు కొండమనాయునిపల్లెలో ‘పల్లెకు పోదాం’

అవుకు: మండల పరిధిలోని కొండమనాయునిపల్లెలో శుక్రవారం) పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఈఓఆర్డీ రామకృష్ణవేణి తెలిపారు. అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లతో పాటు ప్రజాప్రతినిధులు పాల్గొని ప్రజలకు చేకూరిన లబ్ధి, గ్రామాభివృద్ధికి చేసిన ఖర్చుల బోర్డును ఆవిష్కరణ చేస్తారన్నారు. అదేవిధంగా గ్రామంలో ఇంటింటికి తిరిగి ఆయా కుటుంబాలు ప్రభుత్వం ద్వారా పొందిన లబ్ధిని వివరించి, ఈకేవైసీ తీసుకుంటామని తెలిపారు.

ఆర్టీసీ ప్రయాణం సురక్షితం



ప్రయాణికుల సమక్షంలో లక్కీ డిప్ తీస్తున్న డోన్ డీఎం శశిభూషణ్

డోన్ టౌన్ : ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించడం సురక్షితం, క్షేమం అని ఆర్టీసీ డిపో మేనేజర్ శశిభూషణ్ అన్నారు. కర్నూలు, డోన్ పల్లె వెలుగు బస్సుల్లో ప్రయాణించే ప్రయాణికులను ప్రోత్సహించేందుకు ప్రవేశ పెట్టిన గిఫ్ట్ స్కీంకు సంబంధించిస్థానిక బస్టాండ్‌లో ప్రయాణికులు, సిబ్బంది సమక్షంలో గురువారం డిప్ తీశారు. మొదటి, రెండవ, మూడవ బహుమతులు వరుసగా మాదాపురంకు చెందిన భారతి, పోలకల్లు గ్రామానికి చెందిన రమేష్, కర్నూలుకు చెందిన అల్లీపీరాకు ఆయన అందజేశారు.

ఖాళీ స్థలాలు, షాపులకు అద్దె ప్రాతిపదికన టెండర్లు

ఆర్టీసీ డిపో పరిధిలోని డోన్, ప్యాపిలి, వెల్దుర్తి బస్టాండ్‌లలో షాపింగ్ కాంప్లెక్స్‌లు, ఖాళీగా ఉన్న స్థలాలను అద్దె ప్రాతిపదికన ఇచ్చేందుకు టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు డోన్ డిపో మేనేజర్ శశిభూషణ్ తెలిపారు. గురువారం స్థానిక డిపో మేనేజర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆర్టీసీకి సంబంధించిన ఖాళీ స్థలాలో వ్యాపారాలు నిర్వహించుకునేందుకు అద్దెకు ఇస్తున్నామన్నారు. ఆసక్తి వ్యాపారులు ఈ నెల 23వ తేదీలోపు డిపో మేనేజర్ కార్యాలయంలో టెండరు ఫారంలు తీసుకుని పూరించి 24వ తేదీ మధ్యాహ్నం 2గంటల లోపు నంద్యాల జిల్లా ప్రజారవాణాధికారి కార్యాలయంలో అందజేయాలని సూచించారు.

కొత్తూరుకు బస్సు నడపాలి

ప్రయాణికుల సమస్యల పరిష్కారానికి గురువారం నిర్వహించిన డయల్ యువర్ డీఎం కార్యక్రమంలో బేతంచెర్ల నివాసి సుధాకర్ ప్రతి ఆదివారం కొత్తూరుకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరాడని డోన్ డిపో మేనేజర్ శశిభూషణ్ తెలిపారు. విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కార చర్యలు తీసుకుంటాని చెప్పారు.

‘పల్లెకు పోదాం’ విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న సూర్యనారాయణరెడ్డి

కోవెలకుంట్ల: స్థానిక మేజర్ గ్రామ పంచాయతీలోని 1వ గ్రామ సచివాలయ పరిధిలో శుక్రవారం నిర్వహించనున్న ‘పల్లెకు పోదాం’ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మేజర్ గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ జీసీఆర్ సూర్యనారాయణరెడ్డి, ఈఓపీఆర్డీ రాధిక సూచించారు. గురువారం పంచాయతీ కార్యాలయంలో పట్టణంలోని ఐదు గ్రామ సచివాలయాల పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్, డిజిటల్ అసిస్టెంట్లు, వలంటీర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో వారు మాట్లాడారు. అధికార బృందాలు గ్రామ సచివాలయ పరిధిలో ఆయా కుటుంబాలను సందర్శించి ప్రభుత్వ పనితీరు, ప్రజలకు చేకూరిన లబ్ధిని వివరిస్తారన్నారు. అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మేజర్ గ్రామ పంచాయతీ ఈఓ గోపీనాథ్, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

యాగంటి సన్నిధిలో ప్రెస్ అకాడమి చైర్మన్ దంపతులు



స్వామి సన్నిధిలో ఏపీ ప్రెస్ అకాడమి చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు దంపతులు

బనగానపల్లె రూరల్ : మండలంలోని యాగంటి క్షేత్రంలో వెలసిన శ్రీ ఉమామహేశ్వర స్వామి ఆలయాన్ని ఏపీ ప్రెస్ అకాడమి చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు దంపతులు గురువారం దర్శించుకున్నారు. వారికి ఆలయ సంప్రదాయం మేరకు అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఏకశిలా రూపంలో కొలువైన శ్రీ శివపార్వతులతో పాటు ఆలయం ఆవరణలో ఉన్న వినాయక స్వామి, వీరభద్ర స్వామి, నందిశ్వరుడికి ప్రత్యేక పూజలు చేశారు. కొమ్మినేని దంపతులను సన్మానించి స్వామివారి ప్రసాదం అందజేశారు.

టీ బీ రహిత సమాజానికి కృషి చేయాలి



.రోగులకు పౌష్టికాహారాన్ని అందిస్తున్న దృశ్యం

డోన్ టౌన్ : టీబీ రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని డోన్, కొత్తబురుజు ప్రభుత్వ వైద్యశాలల సూపరిడెంట్లు డాక్టర్ మహ్మద్ హనీప్, డాక్టర్ రాంభూపాల్ అన్నారు. డోన్ పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో గురువారం జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన వారోత్సవాల్లో భాగంగా చిన్న మల్కాపురం ,కొత్తబురుజు ఆరోగ్య కేంద్రాల పరిధిలోని క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార కిట్లను అందజేశారు. కార్యక్రమంలో పవర్‌గ్రిడ్ సంస్థ ప్రతినిధులు, వైద్య సిబ్బంది అరుణ్‌కుమార్, చెన్నయ్య, కరీముల్లా, రామచంద్రారెడ్డి, శేషన్న పాల్గొన్నారు.

ఎల్‌ఐసీ ఏజెంట్ మృతి

డోన్ టౌన్ : పట్టణానికి చెందిన ప్రముఖ ఆర్యవైశ్య సంఘీయుడు, ఎల్‌ఐసీ సీనియర్ ఏజెంటు మాకం నాగరాజు (79)గురువారం తన స్వగృహంలో మృతి చెందారు. డోన్ బ్రాంచి మేనేజర్,అసిస్టెంట్ బ్రాంచి మేనేజర్ రాముడు, శ్రీనివాసులు తదితరులు మాకం నాగరాజు మృతదేహంపై పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు.